వైఎస్ఆర్ హెల్త్ క్యాంప్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని కోవిలంపాడు గ్రామ పంచాయితీలోని కోవిలంపాడు, మిట్టపాలెం గ్రామాల్లో గురువారం 104 ద్వారా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచి ఖాదర్ బి.బుజ్జి మాట్లాడుతూ కోవిలంపాడు పంచాయితీలో ప్రతి నెలలో నిర్వహించు వైయస్ఆర్ హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా పంచాయతీలో మరో గ్రామమైన శీలంవారిపల్లి గ్రామంలో కూడా త్వరలో వైయస్ఆర్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌పురం వైద్యాధికారి ఎస్ మురళి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

'క్విస్'లో ఘనంగా జాతీయ యువజనోత్సవాలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ నందు జాతీయ యువత దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగముగా ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ధాక్షినా మూర్తి పాల్గొన్నారు. 'వికషిత్ యువ వికషిత్ భారత్ అనే థీము గురించి తెలియ జేసారు. ఈ కార్యక్రమములో అధ్యాపకులు మరియు బీ ఫార్మసీ, ఫార్మా.డి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, చిత్రలేఖనం, డాన్సులు, స్పీచ్ కంపిటషన్ నిర్వహించారు.ఈ కారియక్రమాన్ని ఏన్ ఎస్ ఎస్ కోర్డినేటర్ ధనమూర్తి పర్యవేక్షింశారు.

పోస్ట్ ఆఫీస్ నూతన భవనంలోకి మార్పు

విశాలాంధ్ర-పామూరు : స్థానిక దేవస్థానం వీధిలో ఉన్న సబ్ పోస్ట్ ఆఫీస్‌ను కందుకూరు రోడ్డులో డివి పార్క్ ఎదురుగా త్రినేత్ర హోటల్‌పై బిల్డింగ్ లోకి మార్చడమైనది. బుధవారం నుండి నూతన భవనంలో సేవలు అందిస్తున్నట్లు పోస్ట్ మాస్టర్ ఎస్ కాసిం వలి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మార్పును గమనించాల్సిందిగా మండల ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

22న జిల్లా షటిల్ బాడ్మింటన్ జట్టు ఎంపిక

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 22న ఉమ్మడి ప్రకాశం జిల్లా షటిల్ బ్యాట్మింటన్ జిల్లా జట్టును ఎంపిక చేయను న్నట్లు సంఘం చైర్మన్ అద్దంకి మురళీకృష్ణ, అధ్యక్షులు లక్ష్మణరెడ్డి, కార్యదర్శి విజయకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సివిఎన్ రీడింగ్‌రూం, హైదరీ క్లబ్‌లలో నిర్వహించే ఈ ఎంపికకు రిజిస్ట్రేషన్ కొరకు సింగిల్స్‌కు రూ.200, డబుల్స్‌కు రూ.400ను కోశాధికారి అశోక్ రెడ్డికి చెల్లిం చాలని తెలిపారు. ఈ ఎంపిక కార్యక్రమంలో వరుసగా30 ప్లస్, 40ప్లస్,45 ప్లస్,50ప్లస్, 60 ప్లస్, 65ప్లస్, 70ప్లస్ వయసు గల వారికి నిర్వహించ నున్నట్లు తెలిపారు. జట్టులో ఎంపికైన వారిని జిల్లా తరుపున కడప జిల్లా పొద్దుటూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల క్రీడా కారులు ఈనెల 20వ తేదీలోపు తమ ఆధార్‌ను, డేటాఫ్ బర్త్ సర్టిఫికేట్‌ను వాట్సప్‌లో పెట్టాలని కోరారు. మరిన్ని వివరా లకు సెల్ నంబర్ 9440261555, 789380 6669లను సంప్రది ంచాలని కోరారు.

మెగా క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కూటగుండ్ల పంచాయితీలో గల ఎస్సీ పాలెంలో క్రిష్టమస్ పండుగ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కూటగుండ్ల గ్రామ పెద్దల సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి మొదటి బహుమతి ఇచ్చిన దాత కీ.శే దేవిరెడ్డి వెంకటలక్ష్మమ్మ జ్ఞాపకార్థం కుమారుడు రాజగోపాలరెడ్డి 20116 రూపాయలు టీముకు ఇవ్వటం జరిగింది. రెండవ బహుమతి కొత్తపల్లి సుధీర్, పోలూరి తరుణ్ 15116 రూపాయలు గుడిపాటి పల్లె టీంకు బహుమతిగా ఇవ్వడం జరిగింది. మూడవ బహుమతి మల్లెబోయిన మల్లీ టీచర్ 10116 రూపాయలు కూటగుండ్ల గ్రామానికి చెందిన టీంకు బహుమతిగా ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుల వెంకటసుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాల నారాయణ యాదవ్, మరియు సీతారాంపురం టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సానికొమ్ము వెంకటేశ్వరెడ్డి, కూట గుండ్ల టీడీపీ నాయకులు వెంకటేశ్వర్లు, దొడ్డా వెంకటరెడ్డి కొండారెడ్డి, కోటిరెడ్డి, పీ.శ్రీను, కొత్తపల్లి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ

గాయపడిన వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఇరువర్గాల ఘర్షణ ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కాట్రగుంట పంచాయతీలో గల వెంగళపల్లి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ హసన్ తెలిపిన వివరాలు మేరకు కాటుగుంట పంచాయతీలో గల వెంగళపల్లి గ్రామంలో తాళ్లూరి వినోదు తాళ్లూరి రమేష్‌ల మధ్య బిస్కెట్ విషయమై గొడవ పడి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఈ ఘర్షణలో తలకు తీవ్ర గాయాలైన తాళ్లూరు వినోద్ ఒంగోలు రిమ్స్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘర్షణలో పదిమంది గాయాలు అయ్యాయి. పొదిలి సీఐ సుధాకర్ రావు పర్యవేక్షణలో ఏఎస్ఐ హసన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెక్కల సుబ్బమ్మకు నివాళులు

విశాలాంధ్ర-పామూరు : వగ్గంపల్లి ఎంపీటీసీ రెక్కల అనిత అత్తగారైన రెక్కల సుబ్బమ్మ ఇటీవల మృతి చెందారు. గురువారం ఆమె దశదిన కర్మ గురువారం వగ్గంపల్లి గ్రామంలో జరిగింది. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్య క్షులు గంగసాని హుసేన్‌రెడ్డి, టిడిపి నాయకులు సింగల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, సర్పంచ్ దేవనబోయిన సుబ్బయ్య, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, గాజు లపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య తదితరులు పాల్గొని సుబ్బమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

స్వామి వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జ్ఞానానికి, పరిపక్వతకు నిదర్శనంగా నిలిచిన స్వామి వివేకానందను నేటి యువత ఆదర్శంగా తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. వివేకానందుని జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి నగర మేయర్ గంగాడ సుజాతతో కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. కలెక్టర్ మాట్లాడుతూ తక్కువ వయస్సులోనే విశేష జ్ఞానంతో భారతదేశ గొప్పతనాన్ని విదేశాలలో చాటిన ఘనత వివేకానందుని స్వంతమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటి యువత ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. మన సాంస్కృతిక వైభవాన్ని తెలుసుకోవడంతో పాటు సమకాలీన అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని వ్యక్తి గతంగా ఉన్న స్థానాలకు ఎదగాలని ఆయన అన్నారు. దేశ అభివృద్ధిలోను తమవంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. మేయర్ మాట్లాడుతూ విలువలకు ప్రతీకగా నిలిచిన వివేకా నందుడుని ప్రతి ఒక్కరూ ఆదర్శ ంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టెప్ సీఈఓ బాబురావు, మెప్మా పీడీ రవి కుమార్, డీఈఓ విజయభాస్కర్, పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

కొండపి ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

విశాలాంధ్ర-జరుగుమల్లి : రాష్ట్రంలో ఎనుకబడిన అన్ని వర్గాలలో ఉన్న పేద ప్రజల అభ్యున్నతికే వైసీపీ పార్టీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఏకైక పార్టీగా, దేశంలోనే ఆదర్శ సిఎంగా జగన్మో హనరెడ్డి నిలిచారని, కొండపి నియోజకవర్గ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు గురువారం జరుగుమల్లి మండలంలోని ఎస్సీ కాలనీలో జరిగిన గడప గడప కార్య క్రమంలో పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో భాగంగా ఎస్సీ కాలనీలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ, వాళ్ళ సమస్యలను అడిగి తెలుసుకుని సాధ్యమైనంత వరకు త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని అన్నివేళలా అందరికి అందు బాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికై పాటు పడాలని కార్య కర్తలకు హితవు పలికారు. అనంతరం జరుగు మల్లి ప్రజా వైద్యశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకల్లో పాల్గొని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సొసైటీ చైర్మన్ దగ్గుమాటి బుసిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు అనిల్‌రెడ్డి, పల్లా అనూ రాధ, సర్పచ్ పున్నారావు, వైస్ ఎంపిపి బిక్షాలు, హర్షవర్ధన్‌రెడ్డి, డీలర్ కృష్ణారెడ్డి, జయరామిరెడ్డి, బద్రి, రుబేన్, పుట్టా వెంకట సుబ్బారెడ్డి, బత్తిన మదన్ మనోహర్ మండల నాయకులు కార్య కర్తలు అధికారులు పాల్గొన్నారు.

మినుము పంటలో వైఎస్ఆర్ పొలంబడి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు రైతు భరోసా కేంద్ర పరిధిలో మినుము పంటలో వైస్సార్ పొలంబడి కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మినుము పంట ను క్షేత్ర పర్యటన నిర్వహించి మినుము పంటలో విత్తనశుద్ధి, సస్య రక్షణ చర్యలు గురించి అలాగే ఈ పంట నమోదు గురించి చెప్పడము జరిగింది. అనంతరం ఎరుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

విశాలాంధ్ర-జెవంగులూరు : మందులు తీసుకుని టీవీఎస్ పై ఇంటికి వెళ్తున్న ఒక వృద్ధుడిని, జాతీయ రహదారిపై బైక్ ఢీకొనడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన గురువారం ఉదయం జాతీయ రహదారిపై అలవలపాడు క్రాస్ లో జరిగింది. వివరాల్లోకి వెళితే పంగులూరు మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామానికి చెందిన నీలం హనుమంతరావు మందులు తీసుకొచ్చుకునేందుకు ఉదయాన్నే టీవీఎస్‌పై మేదరమెట్ల వెళ్ళాడు. మందులు తీసుకొని తిరుగు ప్రయాణంలో అలవలపాడు క్రాస్ వద్దకు వచ్చి జాతీయ రహదారిని దాటుతుండగా మార్టూరు వైపు నుంచి బైకుపై వస్తున్నా ఒక వ్యక్తి టీవీఎస్ ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో హనుమంతరావు కాలు విరిగి ఎముకలు బయటికి వచ్చాయి. బైక్ నడుపుతున్న వ్యక్తి కూడా స్వల్ప గాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన హనుమంతరావును 108 వాహనంలో ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సేవలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరులోని శ్రీ వివేకానంద ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల పూర్వపు విద్యార్థులు ఈరోజు స్వామి వివేకానంద 161వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఉత్తమ సేవలందించినందుకు అభాగ్యులకు ఆపరేషన్లు, అనాధశవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తున్నం దుకు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు యువతకు నాయకత్వ లక్షణాలు వచ్చే విధంగా తయారు చేస్తున్నందుకు, ఆధ్యాత్మికంగా ప్రజలు ఆనందంగా సంతోషంగా జీవిస్తూ నవ్వుతూ ఉండే విధానం నేర్పిస్తున్నందులకు పూర్వ విద్యార్థులలో ఒకరైన మాజీ శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, కేపి కాశయ్య, ఎస్పై సిఆర్పిఎఫ్ జూబ్లీహిల్స్ చేతుల మీదుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘసేవకులను ఘనంగా సన్మా నించారు. పూర్వ విద్యార్థులకు మాజీ శాసన సభ్యులు ముత్తుములకి అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని నారాయణరెడ్డి తెలియజేశారు.

జీవో – 1 నిలిపివేత హర్షణీయం

సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి పీవీఆర్ చౌదరి

విశాలాంధ్ర -ఒంగోలు : జి.ఓ. నెం.రు 1 అమలును నిలిపివేస్తూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పట్ల సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి ఒక ప్రకటనలో హర్షం వ్య క్తంచేశారు. ఈ జి.ఓ. రాజ్యాం గ విరుద్ధమనీ, న్యాయ పరీక్ష కు నిలవజాలదనీ, ఈ తీర్పు ఊహించిన పరిణామమేననీ ఆయన తెలిపారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందనీ, దాన్ని ఉల్లంఘించే చర్యలను న్యాయస్థానాలు అంగీ కరించబోవనీ ఆయన అన్నారు. ఇప్పటికే పోలీస్ యాక్ట్ సెక్షన్ 30, సెక్షన్ల 144లు అమల్లో ఉండగా కొత్తగా ఈ జి.ఓ. అవసరం ఏముందనీ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నిరసన గళాలను నొక్కివేసే నిరంకుశ చర్యలో భాగంగా ఈ జి.ఓను తెచ్చారనీ దీన్ని ఇప్పటికైనా రద్దుచేసి విజ్ఞత ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ రాజకీయ పార్టీల కార్యక్రమాలపై వేటు వేసే దుర్బుద్ధితోనే ఈ జి.ఓ. తెచ్చారనీ, తక్షణమే దీన్ని రద్దు చేయకపోతే ప్రజలే తగిన గుణ పాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

కడలూరు బోట్లను ఛేజ్ చేసిన మెరైన్ పోలీసులు

విశాలాంధ్ర - శింగరాయకొండ : శింగరాయకొండ ప్రాంతంలో మత్స్య సంపదను కొల్లగొడుతూ... మత్స్యకారులకు అన్యాయం జరిగే విధంగా ప్రవర్తించిన తమిళనాడు కడలూరు మత్స్యకారులను స్థానిక మెరైన్ పోలీసులు అడ్డగించారు. ప్రభుత్వ నియమాలను అనుసరించి ఎక్కడి మత్స్యకారులు అక్కడే తమ వేటను కొనసాగించాలి, అయితే దీనికి భిన్నంగా తమిళనాడుకు చెందిన మత్స్యకారులు కొందరు అక్రమ మార్గంలో మరబోట్లతో అధిక దూరం ప్రయాణించి స్థానిక మత్స్యకారుల పొట్టగొట్టడం రివాజుగా మార్చుకున్నారు. ఈ విషయంపై పలుమార్లు ఫిర్యాదులు అందుతూనే ఎఉన్నాయి. తాజాగా పాకల మత్స్యకారులనుండి ఫిర్యాదు అందడంతో మెరైన్ పోలీసులు తక్షణం స్పందించారు. పాకల సమీపంలోని పోతయ్యగారి పట్టపుపాలెం వద్ద కడలూరు బోట్లు చేపల వేటకు వచ్చినట్లు తెలుసుకున్న మెరైన్‌పోలీసులు కడలూరు మరబోట్లను వెంటాడారు. సినిమా ఫక్కీలో విజిలేస్తూ మెరైన్ పోలీసులు వెంటపడటంతో ఆంధ్ర తీర ప్రాంతం దాటి కడలూరు వైపుకు మరబోట్లతో సహా పారిపోయారు. మెరైన్ పోలీసులు తక్షణం స్పందించడం పట్ల పాకల మత్స్యకారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈదాడిలో మెరైన్ పోలీసులు, సాగరమిత్రలతో పాటు మత్స్యశాఖ ఎడి చంద్రశేఖరరెడ్డి,మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- హైస్కూలే నా దేవాలయం
- ప్రముఖ సినీ దర్శకులు బి.గోపాల్

విశాలాంధ్ర-టంగుటూరు : హైస్కూలే నా దేవాలయం అని, నన్ను తీర్చిదిద్దిన గురువులను ఎప్పటికీ మర్చిపోలేనని ప్రముఖ సినీ దర్శకులు బి.గోపాల్ పేర్కొన్నారు. మా ఊరి అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం టంగుటూరు మండలంలోని కారుమంచి గ్రామంలో గల వాకా రాఘవరెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మా ఊరి అభివృద్ధి కమిటీ చైర్మన్ వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సినీ దర్శకులు బి.గోపాల్ ప్రసంగిస్తూ మా స్వగ్రామమైన నిడమనూరు నుండి ప్రతిరోజు మూడు కిలోమీటర్లు నడిచి కారుమంచి హైస్కూల్‌కు వచ్చే వారమని, క్రమశిక్షణ నేర్పిన స్కూలును మరువ లేనన్నారు. నటన నైపుణ్యాన్ని కారుమంచి హైస్కూల్ నేర్పిం దన్నారు. వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ 1951లో కీ.శే కాకుమాని వెంకటసుబ్బారెడ్డి, వాకా రాఘవరెడ్డిల త్యాగాల ఫలితంగా హైస్కూల్ ఏర్పడిందన్నారు. కారుమంచి చుట్టూ ఉన్న 14 గ్రామాల నుండి కారుమంచి హై స్కూల్ కు విద్యార్థులు వచ్చే వారని గుర్తు చేశారు. వివిధ రాష్ట్రాల నుండి దాదాపు 300 మంది పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావడం గర్వకారణమన్నారు. జిల్లా పరిషత్ మొదట హైస్కూల్ ప్రాంగణంలో ఆత్మీయ సమ్మేళనంను పెట్టుకోవడానికి అనుమతి ఇచ్చి చివరి నిమిషంలో అనుమతి నిరాకరించడం పట్ల పూర్వ విద్యార్థులు ఆందోళన చెందినారన్నారు. గత 50 సంవత్సరాల క్రితం హైస్కూల్ విద్యను పూర్తి చేసిన పూర్వ విద్యార్థులకు వారి స్కూలును, తరగతి గదులను, స్కూలు పరిసరాలను పరిశీలించి ఆనందం పొందే హక్కును కాల రాశారన్నారు. ఈ కార్యక్రమంలో కారుమంచి గ్రామ సర్పంచ్ మన్నం శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అడిషనల్ సెక్రటరీ నూతలపాటి శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ ఆత్మకూరి వెంకటేశ్వర్లు, ఆభర్ణ జూవెలర్స్ డైరెక్టర్లు శ్రీలక్ష్మి కామత్, కంజుల ఈశ్వరమ్మ దూరదర్శన్ హెడ్ పి.రత్నాకర్, రిటైర్డ్ ఎస్పీ పెద్దబ్బాయి, నంది అవార్డు గ్రహీత పాటిబండ్ల ఆనందరావు, అసిస్ట్ సంస్థ డైరెక్టర్ కాకుమాని శ్రీరామమూర్తి, ప్రముఖ సామాజిక ఉద్యమ నేత పోనుగాటి కృపాకర్ మాదిగ, రిటైర్డ్ సెంట్రల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ చిట్టేల కోటిరెడ్డి, పారిశ్రామికవేత్తలు ఉన్నం పార్థసారథి, మాలే వెంకటరామిరెడ్డి, మల్లవరపు శేషారెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు. పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. రాజేష్, బేగం బృందం అభ్యుదయ గీతాలను ఆలపించి సభికులను ఆనందపరిచారు. మధ్యాహ్న భోజన అనంతరం క్లాస్మేట్స్ అందరూ ముచ్చటించుకుని బాల్యస్మృతులను గుర్తు చేసు కున్నారు. అనంతరం కారుమంచి హైస్కూల్‌కు పూర్వ విద్యార్థులు వెళ్లి హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను కలిసి హైస్కూల్ అభివృద్ధిని గురించి చర్చించారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో పదేళ్లు పొడిగించాలి

- జగన్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి
- దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : జనవరి 23తో ముగుస్తున్న, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని మరో 10 ఏళ్లపాటు పొడిగించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం మార్కాపురం వచ్చిన నాగేంద్ర పట్టణంలోని ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. అసమాన సమాజంలో వెనుకబడిన కులాలకు ప్రత్యేక నిధులు కేటా యించి వాటిని కచ్చితంగా సంక్షేమం కోసం మాత్రమే అమలు చేయాలన్నది అంబేద్కర్ రాజ్యాంగ సంకల్పం అన్నారు. పూనా వడంబడిక చర్చల్లోనే అణగారిన కులాలకు ప్రత్యేక నిధులు కేటాయింపుపై అంబేద్కర్ మాట్లాడారన్నారు. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దళిత గిరిజన వర్గాలకు ప్రత్యేక నిధులు పేరిట కేటాయింపులు చేశారన్నారు. సమాజంలో అగ్రకులస్తులకు దళిత గిరిజనులకు మధ్య అంతరాన్ని తగ్గించి సాంఘిక సమానత్వం సాధించేందుకే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్‌ను తీసుకొచ్చారన్నారు. అయితే గడిచిన 47 సంవత్సరాలలో సబ్ ప్లాన్ నిధులు మాత్రమే 60 వేల కోట్లు దారి మళ్లాయని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ ప్రత్యేక నిధులు కోసం చట్టం చేసినప్పటికీ, దేశంలో ఏ రాష్ట్రం కూడా ఈ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో దళితుల ఆందోళనతో 2013 జనవరి 23న అప్పటి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి ప్రకాశం జిల్లా సింగరాయకొండలో ఎస్టీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని ప్రారంభించాడన్నారు. పదేళ్లపాటు అమలులో ఉండే ఈ చట్టం పరిధిలో ఖర్చు చేయాల్సిన నిధుల్ని నిసిగ్గుగా దారి మళ్ళించారన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్య మంత్రిగా ఉండగా ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ఎస్సీ కాంపోనెంట్ నిధులను ఖర్చు చేశారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా పసుపు కుంకుమ పథకానికి దారి మళ్ళించారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు చట్టాన్ని మరో 10 ఏళ్లపాటు పొడిగించేందుకు అసెంబ్లీని సమావేశ పరచాలని, అసెంబ్లీలో అధికార ప్రతిపక్ష పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు తానికొండ ఆనంద్, జనుమాల నాగయ్య, మాలప్రోలు శాంత కుమార్, ఎద్దు రామారావు పాల్గొన్నారు.

నా కుమారుడి పెళ్లికి రండి

చంద్రబాబుకు అంబటి వీరారెడ్డి ఆహ్వానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేష్ బాబును ఈ నెల 26వ తేదీన ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాలలో జరగనున్న తన కుమారుడు అంబటి శ్రీని వాసరెడ్డి (యు.ఎస్.ఎ) వివాహ మహోత్స వానికి హాజరై ఆశీర్వ దించాలని హైదరాబాద్‌లో వారిని కలిసి ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ త్రిసభ్య కమిటీ మాజీ సభ్యుడు అంబటి వీరారెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు అంబటి వీరారెడ్డి గూడూరు నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లాతో కలిసి గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో కలిసి వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. త్వరలోనే నియోజకవర్గపరిస్థితులపై అన్ని విషయాలు మాట్లాడుతానని చెప్పినట్లు తెలిపారు.

నేడే ఉప్పుగుండూరులో ముగ్గుల పోటీలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో సంక్రాంతి పండుగ పర్వదిన సందర్భంగా నేడు నాలుగు మండలాల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ ముగ్గుల పోటీలు సంతూర్ సోప్, వాసవి క్లబ్ ఉప్పుగుండూరు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. గ్రామంలోని ఆంధ్ర బ్యాంక్ సెంటర్లో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాగులుప్పలపాడు, ఇంకోలు, చినగంజాం, కొరిసపాడు, మండలాల స్థాయి పరిధిలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. కావున మహిళలు తప్పక పాల్గొనవలసిందిగా కోరుతున్నారు. పూర్తి వివరాలు 9390390418, 9948 788973 సంప్రదించవలసినదిగా కోరారు.

'పేస్'లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

సంప్రదాయ దుస్తులలో మద్దిశెట్టి, సిబ్బంది

విశాలాంధ్ర-ఒంగోలు : పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ముందస్తు సంక్రాతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో కరెస్పాం డంట్ మద్దిశెట్టి శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్రాంతి శోభను ఉట్టి పడేలా కళాశాల సిబ్బంది బోగి మంటలు వేసి రంగవల్లులను చిత్రికరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వేడుకల్లో సిబ్బంది ఉత్సహంగా పాల్గొని ఆనందహొత్సవలతో వేడుకలను జరుపుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ సెక్రెటరీ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు. అణగారిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డా జి.వి. కే మూర్తి, డైరెక్టర్ అఫ్ అడ్మిషన్ ఆర్.వీరాంజనేయులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం రమణబాబు, ఈవెంట్ ఆర్గనైజర్ డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే రూప అఖష్, ఆధ్యాపకులు ,అధ్యపేకతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

పీసీపల్లి ఎస్ఐ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-పీసీపల్లి : రాష్ట్ర హైకోర్టు ఆదేశాల ప్రకారం జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదేశాల ప్రకారం సంక్రాంతి పండగను పురస్కరించుకొని అక్రమంగా మద్యం విక్రయాలు జూదం కోడి పందేలు వంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలు నిర్వహించరాదని మండల ఎస్సై ఏ నాగేశ్వరరావు అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించడం వలన ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించి సామాన్యులకు తీవ్ర అసౌకర్యం కలిగించే ప్రమాదం ఉందని అన్నారు ప్రజా జీవితంపై ఈ చర్యలు ప్రతికూలమైన ప్రభావితం చూపుతాయని జంతువుల పట్ల క్రూరత్వాన్ని నిరోధించటానికి శాంతి భద్రతల పరిరక్షణకు రెవెన్యూ పోలీసు యంత్రాంగం ద్వారా చర్యలు తీసుకుంటామని అన్నారు. జూదం బెట్టింగ్లు అక్రమ మద్యం నిషేధించబడ్డాయని తెలియజేశారు. సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ వాలీబాల్ క్రికెట్ బేస్బాల్ బాల్ బ్యాట్మింటన్ తదితర క్రీడలను ప్రోత్సహించాలని మండల ప్రజలకు తెలియజేశారు. ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ నాగేశ్వరరావు మండల ప్రజలకు హెచ్చరించారు.

వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం

డాక్టర్ అన్నా కృష్ణచైతన్య

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం రోజున స్వామి వివేకానంద 140వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ అన్నా కృష్ణచైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్నా కృష్ణ చైతన్య ముందుగా స్వామి వివేకానంద పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. నంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవన నిర్మాత. స్వాతంత్ర్య ఉద్యమ నేతలకు తన రచనలు, ప్రసంగాలతో ప్రేరణ ఇచ్చిన సూర్తీ ప్రధాత అని స్వామి వివేకానంద సేవలను కొనియాడారు. భారతీయ సాంప్రదాయ, సంస్కృతిక ఔన్నత్యాన్ని ప్రపంచ యవనికపై రెపరెపలాడించి ఇప్పటికీ సజీవంగా నిలిపిన గొప్ప మార్గదర్శి, దార్శినికులు వివేకానంద అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యువజనుల జీవితాలను ప్రభావితం చేసిన గొప్ప గురువు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు, కళాశాల ఏఓ బి ప్రభాకర్, కళాశాల ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ పి.వి అనిల్ కుమార్, డాక్టర్ జెవి అనిల్ కుమార్, పి. రామ్మోహన్ కె. రాముడు,కె. కిషోర్, బి. రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆదాయం పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : సంఘాల్లోని మహిళలు జీవనోపాదుల ద్వారా ఆదాయాన్ని పెంపొందించుకోవాలని వైకెపి ఎపిఎం టి హనుమంతరావు అన్నారు. స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పథకం కార్యాలయంలో గురువారం సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత ద్వారా18750 రూపాయలు ఇప్పటివరకు మూడు విడతలుగా ఇవ్వడం జరిగిందన్నారు. చేయూత ద్వారా ఏర్పాటు చేసుకున్న వ్యాపారాలతో అభివృద్ధి చెందాలన్నారు. సమస్తా గత నిర్మాణం ద్వారా ప్రతి గ్రూపు సక్రమ మైనపద్ధతిలో సమావేశాలు ఏర్పాటు చేసుకొని పొదుపులో అప్పులు చెల్లించాలన్నారు. స్త్రీనిధి ద్వారా తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాలన్నారు. స్త్రీ నిధి రికవరీలో ముండ్లమూరు మండలం వెనుకబడి ఉన్నందున మిగిలిన లబ్ధిదారులకు లోన్లు ఇవ్వడంలో అధికారులు ముందుకు రావడం లేదని అన్నారు. లోన్లు తీసుకున్న లబ్ధిదారులు తిరిగి చెల్లించి మిగిలిన వారికి కూడా ఇబ్బందులు లేకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిసి మోహనరావు, గురవయ్య, అకౌంటెంట్ మార్తమ్మ, మహిళలు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి చేయూత రుణాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహిళలను పాడి పరిశ్రమ ద్వారా అభివృద్ధి చేసేందుకు వైయస్సార్ క్రాంతి పదం ద్వారా ప్రత్యేక రుణాలు అందజేయడం జరుగు తుందని పశువైద్యాధికారిని ఎం.విజయలక్ష్మి అన్నారు. స్థానిక వైఎస్ఆర్ క్రాంతి పదం కార్యాలయంలో గురువారం వివోఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వైయస్సార్ క్రాంతి పదం ద్వారా అర్హత గల వారిని గుర్తించి గేదలు మేకలు గొర్రెలు కొనుగోలుకు అవసరమైన మేర బ్యాంకు రుణాలు మంజూరు చేయాలన్నారు. మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆదాయభివృద్ధిని పెంపొందించు కోవాలన్నారు. వైకెపి ఎపిఎం టి హనుమంతరావు, సీసీ మోహనరావు, గురవయ్య, అకౌంటెంట్ మార్తమ్మ, సంఘా ల్లోని మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్‌రెడ్డి అధ్యక్షతన స్వామి వివేకానంద 140 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతీయ సాంస్కృతిక పునరుజ్జీవన నిర్మాత. స్వాతంత్ర్య ఉద్యమ నేతలకు తన రచనలు.. ప్రసంగాలతో ప్రేరణ ఇచ్చిన స్ఫూర్తి ప్రధాత. భారతీయసాంప్రదాయ సంస్కృతిక ఔన్నత్యాన్ని ప్రపంచ యవనికపై రెపరెపలాడించి ఇప్పటికీ సజీవంగా నిలిపిన గొప్ప మార్గదర్శి.దార్శినికులు వివేకానంద. విద్యార్థుల యువజనుల జీవితాలను ప్రభావితం చేసిన గొప్ప గురువు ఆయన. వ్యక్తిలోని శక్తిని మేల్కొలపడమే నిజమైన విద్య అని చాటి ఇప్పటి గురువులకు దిశానిర్దేశం వారి జీవితం అని విద్యార్థులకు ఉపాధ్యాయులు తమ సందేశంలో తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి యస్ వెంకటేశ్వర్లు, యక్కలి కోటేశ్వరరావు, విజయ్ కుమార్, అన్నెం ప్రభాకర్‌రెడ్డి, ఒర్సు గాలెయ్య, కాశంరాజు విశ్వేశ్వరరావు, రమేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ స్వామి, సుబ్బయ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు ప్రభుత్వ లక్ష్యం

కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి సచివాలయం పంచాయతీ నందు కోటతిప్పల, నీల కంఠాపురం నందు గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీటీడీ పాలక మండల సభ్యులు, కనిగిరి నియోజ కవర్గ శాసనసభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ గ్రామంలో పర్యటిస్తూ ప్రతి గడపకు వెళ్లి అమ్మ బాగున్నారా.... అక్క ఎలా ఉన్నారు.... అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. అదేవిధంగా అడుగడుగున ప్రజలకు సంక్షేమ పథకాలను గురించి వినిపిస్తూ ఎమ్మెల్యే బుర్ర మాట్లాడుతూ భారత దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు క్యాలెండర్ ప్రవేశపెట్టి పేద, బడుగు, బలహీన వర్గాలకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, యక్కంటి శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ, మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ, మాజీ సర్పంచ్ పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, బెంజిమాన్, ఆది నారాయణ, కత్తి కిషోర్, కత్తి తిరపాలు, గురు ప్రసాద్, సర్పంచ్ కలుకూరి దేవకరునమ్మ, కత్తి రాజారావు, ఎంపీడీవో జీ కృష్ణారావు, ఎస్సై జి కృష్ణపావని, సచివాలయ పంచాయతీ సెక్రెటరీ కాజా నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

బ్రెయిన్ ట్యూమర్ బాధితుడికి రూ.50వేల ఆర్థికసాయం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన ఓ బీద బ్రాహ్మణ కుటుంబానికి శివం ఫౌండేషన్ అండగా నిలిచింది. వైద్య ఖర్చులకోసం 50 వేల రూపాయలను గురువారం ఆకుటుం బానికి అందించారు. ఒంగోలు నగర కార్పొరేషన్ విఐపీరోడ్డు నాలుగో లైన్‌లో అద్దె ఇంట్లో నివాసముండే ముక్తినూతలపాటి చలపతి మూర్తి, అనసూయల ఏకైక కుమారుడు వరుణ్ కుమార్ డిగ్రీ చదువుతున్నాడు. వరుణ్‌కు తరచూ తలనొప్పి వస్తుంటే దాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ ట్యూమర్‌గా తేల్చి చెప్పారు. అతి నిరుపేదలైన బ్రాహ్మణ పూజారి దంపతులు కుమారుని వైద్యం కోసంఉన్న ఇల్లు కూడా అమ్ముకుని వైద్యం చేయించారు. ఆరోగ్యశ్రీ పథకంలో ఈ జబ్బుకు అవకాశం లేకపోవడంతో అయినకాడికి అప్పులు చేసి వైద్యం చేయిస్తున్న ఆముసలి దంపతులు శివం ఫౌండేషన్ ని ఆశ్రయించారు. కష్టాల్లో ఉన్న పేద బ్రాహ్మణ కుటుంబానికి 50వేల రూపాయల ఆర్థిక సహాయం ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు.కార్యక్రమంలో శివం ఫౌండేషన్ ఫౌండర్ గొల్లపూడి శ్రీహరి, బ్రాహ్మణ ఐక్యవేదిక అధ్యక్షురాలు కుసుమ కుమారి, రామకృష్ణ, హాజరయ్యా పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని వివేకానంద కాలనీలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని వివేకానంద కాలనీవాసులు స్వామి వివేకానంద విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. నూతనంగా విగ్రహావిష్కరణ చేసిన వివేకానంద కాలనీవాసులు వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ చిన్న వయసులోనే ప్రపంచం చదివిన మేధావి స్వామి వివేకానంద అని, ప్రపంచవ్యాప్తంగా భారత దేశ మేదస్సు ఏంటో చాటి చెప్పిన మహ నీయుడని, స్వామి వివేకానంద అందరికీ సూర్తీదాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద కాలనీవాసులు పాల్గొన్నారు.

మహిళా ఉత్పత్తిదారుల సంఘాలతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మహిళా పొదుపు సంఘాల స్ఫూర్తితో మహిళా రైతు ఉత్పత్తి సంఘాల ఏర్పాటు వల్ల బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని మండల వ్యవసాయా ధికారి బి.ప్రసాదరావు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం గ్రామ సమైక్య సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ మహిళా పొదుపు సంఘాల ఏర్పాటు వల్ల సాధించిన ప్రగతిని దృష్టిలో ఉంచుకొని మహిళా రైతుల యొక్క అభివృద్ధి కొరకు ఉత్పత్తిదారుల సంఘాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఇప్పటికే మండలంలో 107 కు పైగా ఎఫ్ పి.జీలు ఉన్నాయని ప్రతి గ్రూపులో 12 నుండి 15 వరకు సభ్యులు ఉంటారని ఆయన తెలిపారు. గ్రూపులు ఏర్పడిన ఆరు నెలల తర్వాత బ్యాంకు రుణాలు, ప్రభుత్వ క్యాపిటల్ ఫండ్, మూలధనం ,తదుపరివాటిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, తదనంతరం ఆయా గ్రూపులకు సాగు అవసరాలకు అవస రమయ్యే యాంత్రికరణ పనిముట్లను కూడా మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ గ్రూపుల న్నింటినీ కలిపి ఎఫ్‌పిఓలను ఏర్పాటు చేయాలని వాటిలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను ఏర్పాటు చేసి ప్రణాళికాబద్ధంగా వెలుగు వ్యవసాయ శాఖ సమన్వయంతో రైతు ఉత్పత్తిదారుల అభి వృద్ధికి పాటుపడటానికి ప్రయత్నం చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, వివోఏ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా హరిబాబు బాధ్యతలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : నాగులుప్పలపాడు మండల నూతన ఎస్సైగా ఉయ్యాల హరిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్లో విధులు నిర్వహి స్తున్న ఎస్సై ప్రభాకర్‌రెడ్డి మెడికల్ లీవ్ పై వెళ్లారు. ఎస్సై హరిబాబు గతంలో నాగులు ప్పలపాడులో సుదీర్ఘకాలం పనిచేశారు. అనంతరం చీరాల, పెద్దదోర్నాలలో ఎస్సైగా విధులు నిర్వహిం చారు. నాగులుప్పలపాడులో

పనిచేసిన కాలంలో వివాదరహితుడిగా ఆయనకు గుర్తింపు ఉంది. ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. అలాగే మండల ప్రజలకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు.

గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో జగనన్న కాలనీల ద్వారా గృహ నిర్మాణాలు మొదలుపెట్టిన లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని దర్శి హౌసింగ్ డిఇ నిరీక్షణరావు అన్నారు. మండలంలోని సింగనపాలెం గ్రామంలోని సచివాలయంలో గురువారం గృహాల లబ్ధి దారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణా లు పూర్తి చేసుకున్న వారికి స్థాయిని బట్టి ఎప్పటికప్పుడు బిల్లులు మంజూరు చేయడం జరుగు తుందన్నారు. లబ్ధిదారులను గుర్తించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ సకాలంలో పూర్తి చేసుకొని బిల్లులు పొందా లన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హనుమ ంతరావు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీర సింహారెడ్డిని వీక్షించిన మాజీ ఎమ్మెల్యే ఉగ్ర, గోనప్రతాప్

విశాలాంధ్ర-వెలిగండ్ల : నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి బాలకృష్ణ నటించిన వీర సింహారెడ్డి సినిమాను పామూరులోని శేష మహల్ థియేటర్ నందు గురువారం కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి వెలిగండ్ల తెలుగుదేశం నాయకులు గోన ప్రతాప్ తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి కానుకగా తెలుగుదేశం అభిమానులు, నాయకులు సినిమా హీరో బాలకృష్ణ నటించిన సినిమా అన్ని వర్గాల ప్రజలు ఈ చిత్రం చూడడంతో సమాజంలో జరుగుతున్న పరిస్థితులపై కళ్ళకు కట్టినట్లు చిత్రీక రించారని దర్శకుడు ఈ సినిమాను తెరకెక్కించుటలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వురు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో వివక్ష తగదు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాధనంతో ప్రజా ప్రయోజనం కోసం తలపెట్టిన జగనన్న కాలనీలకు వివిధ దశలలో నిర్లక్ష్యం, వర్గ వివక్షతలు పథక ఉద్దేశ్యాన్ని నీరు కారుస్తున్నాయని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజక వర్గ శాసనమండలి అభ్యర్థి జి వీరభద్రాచారి ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికీ జిల్లాలో అనేక గ్రామాలలో స్థల సేకరణ జరగలేదని, సేకరణ, పంపిణీ జరిగినా అవి నివాసయోగ్యమైన స్థితిలో లేవన్నారు.ఉదాహరణకు మద్దిపాడు మండలం గుండ్లా పల్లి గ్రామంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ లను లబ్ధి దారులుగా గుర్తించి రెండు సంవత్సరాలైనా స్థలసేకరణ జరు గలేదని అధికారులు నివేశన స్థలాలు పంపిణీ చేయలేదన్నారు. ఎమ్మెల్యే,అధికారులనుఎన్నిసార్లు పేదలు వేడుకున్నా ఫలితం లేదన్నారు. ఇలాంటివి మొత్తం ఉమ్మడి జిల్లాలో వందకు పైగా గ్రామాలు ఈ పథకానికి నోచుకో లేదన్నారు. సుమారు రెండు వందలకు పైగా గ్రామాలలో ఊరికి దూరంగా నివాసయోగ్యం కాని స్థలాలను ఎంపిక చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రసాద్, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సందడి చేసిన బాలయ్య అభిమానులు

కేక్ కట్ చేసిన డాక్టర్ ఉగ్ర

విశాలాంధ్ర-పామూరు : హిందూ పురం శాసనసభ్యులు, నట సార్వభౌమ నందమూరి బాలకృష్ణ నటించిన వీర సింహారెడ్డి సినిమా రిలీజ్ సందర్భంగా గురువారం స్థానిక శేష మహల్ థియేటర్‌లో అభిమానులు సందడి చేశారు. బాలయ్య అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ నరసింహారెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ సినిమా ప్రేక్షకులను అలరించి విజయవంతము కావాలని ఆకాంక్షిస్తూ బాలయ్య బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు మాజీ జడ్పిటిసి బోల్లా మాల్యాద్రి చౌదరిలతో కలిసి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి థియేటర్లో సినిమా తిలకించారు. ముందుగా బాలయ్య అభిమానులు మేళ తాళాలతో స్వాగతం పలికారు. శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రంతుల్లా, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పందిటి హరీష్, మన్నం రమణయ్య, దేవరపు మాల్యాద్రి, గుంటుపల్లి శ్రీనివాసులు, నరసింగ్ సాంబశివరావు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-పామూరు : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం కనిగిరి మాజీ శాసనసభ్యులు, టిడిపి ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపిని స్థాపించిన కొద్ది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ప్రపంచంలో నందమూరి తారక రామారావుకి దక్కిందన్నారు. విగ్రహం దాత దేవరపు మాల్యాద్రి కుమారుడు కొండలరావు (అమెరికా)ను ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి,మన్నం రమణయ్య, పందిటి హరీష్, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి రామారావు, షేక్ కాజా రహమతుల్లా, షేక్ గౌస్ బాషా, ముబీనా మౌలాలి, ఆర్ ఆర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా మాల్యాద్రి చౌదరిలతో కలసి ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- ఏపీటీజీ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలోని ఎయిడెడ్ పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకరరెడ్డి డిమాండ్ చేశారు. బుధ వారం కలెక్టరేట్‌లో డిఇఓను ఎపిటిజి నాయకులు కలిశారు. ఎపిటిజి నాయకులు మాట్లాడుతూ ఎయిడెడ్ పాఠశాలల్లో వాస్తవరోలను పరిశీలించి ఉపాధ్యాయులను సర్దుబాటు చేయా లని, కొప్పోలు పిఆర్ పాఠశాలలో పనిచేసే కె రమేష్ అనే ఉపాధ్యాయుడికి ఇంక్రిమెంట్ చేయని కరస్పాండెంట్ పై చర్యలు తీసుకోవాలని, 60 సంవత్సరాలు నిండిన ఉపాధ్యా యుల ఫేసియల్ అటెండెన్స్ యాప్ ను పున రుద్ధరించాలని, ప్రభుత్వంలో విలీనమైన ఎయిడెడ్ ఉపాధ్యా యులకు సర్వీస్ పాయింట్ల కేటాయించాలని డిఇఓను కోరారు.

బహుళ అంతస్థుల భవనం గోడకూలి మహిళ మృతి

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరులోని బహుళ అంతస్థుల భవనం కూలి మహిళ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భవనం నాణ్యతా ప్రమాణాలతో నిర్మించలేదని, భవనం శిథిలావస్థకు చేరిందని భవన వాసులు ఆవేదన వ్యక్తంచేశారు. భవనం రెండవ అంతస్థులోని పిట్టగోడపై నిలుచొని ఇద్దరు మహిళలు ఉండగా..హఠాత్తుగా కూలగా అక్కడే ఉన్న ఇద్దరు మహిళలలో శ్రీవిద్య(35) మృతి చెందగా మరొక మహిళ కొల్లా రాణికి తీవ్రగాయాలవ్వగా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలంకు చేరుకున్న ఎస్సై జీవీ చౌదరి వివరాలు తెలుసుకొని శవ పంచనామా పూర్తిచేసి, శవపరీక్ష కొరకు చీరాల వైద్యశాలకు తరలించారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలి బంధువుల, పిల్లల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

రోటరీ ఆధ్వర్యంలో వంటల పోటీలు

విశాలాంధ్ర-చీరాల : రోటరీ క్లబ్ ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకు వంటల పోటీ నిర్వహించామని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ బాబురావు అన్నారు. చీరాల రోటరీ ఇన్నర్ వీల్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా రోటరీ సామాజిక భవనంలో మహిళలకు పిండి వంటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది మంది మహిళలు పాల్గొని ఒకరిని మించి ఒకరు అనేక రకాలైన వంటకాలను చేశారు. ఈ కార్యక్రమంలో మొదటి బహుమతి గెలుచుకున్న సాధన అనే మహిళకు ఆర్డీవో శ్రీమతి సరోజినీ చేతుల మీదుగా ఆరువేలు బహుమతి ఇప్పించారు. ఆర్డీవో సూచన మేరకు మిగతా పద్నాలుగు వేలు అందరికీ సమానముగా పంచారు. తదనంతరం ముగ్గులు వేసి గాలి పటాలు కూడా మహిళలు ఎగురవేశారు. కార్యక్రమంలో సిహెచ్ బాల వెంకటేశ్వరరావు, శ్రీమతి సరోజినీ, పోలుదాసు రామ కృష్ణ, పలివేటి మురళీకృష్ణ, గుర్రం రాఘవరావు, డివి సురేష్, చీరాల కృష్ణమూర్తి, సుభాషిణి, లలితకుమారి, సౌభాగ్యలక్ష్మి, నళినీ, మనోరమ, రోటరీ, ఇన్నర్ వీల్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో గల శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉదయం నుండే ఆలయ పూజారి సాయిరాం బాబా మూలవిరాట్‌ను పట్టు వస్త్రాలతో, పూలమాలలతో, అందంగా అలం కరించారు. అనంతరం కాకడాహారతి తదితర పలు కార్య క్రమాల ద్వారా పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. తదుపరి మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం కొత్తపాలెం గ్రామానికి చెందిన సాయిరాం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

15న రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

విశాలాంధ్ర-మర్రిపూడి : మర్రిపూడి మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 15న ఆదివారం నాడు రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు జరుగుతాయని నిర్వాహక కమిటీ సభ్యులు వాకా సుబ్బారెడ్డి తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త,, తూమాటి వెంకట్ నరసింహారెడ్డి, ప్రకాశం జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మర్రిపూడి ఎంపీపీ వాకా సుబ్బారెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాలలో జరుగుతాయన్నారు.. గెలుపొందిన ఎడ్ల జతలకు ప్రథమ బహుమతి 40000,, రెండవ బహుమతి 35000,, మూడవ బహుమతి 30000, ఇవ్వబడతాయన్నారు. ఇవి గాక నాలుగు, 5, ఆరు, 7, 8, బహు మతులుగా నగదు 25000, 20000, 15000, 10000, 5000 ఇవ్వ బడతాయి అన్నారు. పూర్తి వివరాలకు సెల్ నెంబర్ 9490328505 నుసంప్రదించాలన్నారు.

కాకర్లలో 'పొలం బడి'

విశాలాంధ్ర-అర్ధవీడు : మండలంలోని కాకర్ల గ్రామంలో గురువారం మండల వ్యవసాయశాఖ పొలం బడి నిర్వహించింది. ఏఓ ఎస్‌కె మహమ్మద్ శనగ పైరును పరిశీలించారు. అయన రైతులకు పలు సూచ నలు సలహాలు ఇచ్చారు. అధికంగా రసాయనాలు పిచికారీ చేయరాదన్నారు. సేంద్రియ ఎరువుల వాడకం పెంచడం ద్వారా పైరులో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతోందని సూచించారు. తెగుళ్ల నివా రణపై అవగాహన కలిపించారు.